ఎమ్మెల్యేకు వినతి పత్రం అందిస్తున్న భారతీయ కిసాన్ సం సంఘ్ నాయకులు

రుణమాఫీకి రేషన్ కార్డు
లింకును తొలగించాలి

భారతీయ కిసాన్ సం సంఘ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గజేందర్‌రెడ్డి

మొయినాబాద్, డిసెంబర్10: రైతులకు రుణమాఫీకి రేషన్ కార్డు లింకును తొలగించాలని భారతీయ కిసాన్ సం సంఘ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గజేందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సామ మాధవరెడ్డి అన్నారు. రైతులందరికీ రుణ మాఫీ చేయాలని కోరుతూ మంగళవారం చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యకు వినతిపత్రం అందించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల ముందు రూ.2లక్షల వరకు ఏక కాలంలో రైతులకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి మోసం చేశారని అన్నారు. రైతులు వాడుతున్న ట్రాక్టర్ ట్రాలీలకు 15 ఏండ్ల నిబంధన తీసి వేయాలన్నారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యేకు విన్నవించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘం నాయకులు సత్యనారాయణరెడ్డి, పెంటారెడ్డి, యాదవరెడ్డి, వెంకట్‌రెడ్డి, వీరేశం, బసవరాజ్, కృష్ణ, జైపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

ఆశ వర్కర్ల అరెస్ట్ అప్రజాస్వామికం

అరెస్ట్ అయిన ఆశ కార్యకర్తలతో సీఐటీయూ ఉపాధ్యక్షుడు సాయిబాబా

కొత్తూరు, డిసెంబర్ 10: తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం కమిషనరేట్ ముట్టడికి వెళ్తున్న ఆశ వర్కర్లను అరెస్ట్ చేయడం అప్రజాస్వామికం అని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బిస సాయిబాబా అన్నారు. తమ డిమాండ్ల సాధన కోసం ఛలో హైదరాబాద్‌కు బయలు దేరిన ఆశ వర్కర్లను కొత్తూరు పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా బిస సాయిబాబా మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి విచ్చి ఏడాది గడుస్తున్నా ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. అరెస్టు అయిన వారిలో అశలు కమల, మాధవి, కవిత, సీఐటీయూ ఉపాధ్యక్షుడు సాయిబాబా ఉన్నారు.

విద్యార్థులకు ఘన సన్మానం

విద్యార్థులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ఇబ్రహీంపట్నంరూరల్, డిసెంబర్ 10 : ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్‌లో మండల పరిధిలోని దండుమైలారం ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కన బర్చారు. ఈ సందర్భంగా టాలెంట్ టెస్ట్‌లో మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించిన సౌమ్యశ్రీ, దినేశ్‌కుమార్‌లను మంగళవారం దండుమైలారం ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గోవర్ధన్, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.

విద్యార్థులకు చూచిరాత పోటీలు

విద్యార్థులకు ప్రశ్నాపత్రాలు అందజేస్తున్న మండల విద్యాధికారి పాండు, ఫౌండేషన్ సభ్యులు

ఆమనగల్లు, డిసెంబర్10: ఆమనగల్లు పట్టణంలోని శ్రీ వాసవీ కల్యాణ మండపంలో మంగళవారం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు జ్ఞాన వాహిని ఫౌండేషన్ ఆధ్వర్యంలో చూచిరాత పోటీలు నిర్వహించారు. ఆమనగల్లు, కడ్తాల, తలకొండపల్లి, మాడ్గుల ప్రభుత్వ పాఠశాలలో 6, 7, 8, 9, 10 వ తరగతి విద్యానభ్యసిస్తున్న తెలుగు, ఇంగ్లిష్ మీడియం విద్యార్థులకు చూచిరాత పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి పగడిపాల పాండు పాల్గొని పరీక్ష ప్రారంభించారు. ఈ సందర్భంగా జ్ఞాన వాహిని ఫౌండేషన్ అధ్యక్షుడు రవీంద్రనాథ్ మాట్లాడుతూ చూచిరాత పరీక్షకు నాలుగు మండలాల నుంచి 500 మంది విద్యార్థులు హాజరైనట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు రవీంద్రనాథ్, ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, కోశాధికారి సత్యం, ఫౌండర్ రంగారావు, సభ్యులు నర్సింహ, శ్రీనివాస్, యాదగిరి, జగదీశ్, నర్సింహ, శ్రీనివాసులు, సాయిబాబా, సతీశ్, ప్రసాద్, రామకృష్ణ పాల్గొన్నారు.

నిషేధిత ఆహార పదార్థాలు
విక్రయిస్తే కఠిన చర్యలు

ఆమనగల్లు, డిసెంబర్ 10: అక్రమ మద్యం, గుట్కా, నిషేధిత హానికర పదార్థాలు అమ్మినా, నిల్వ చేసినా కఠిన చర్యలు తప్పవని సీఐ ప్రమోద్‌కుమార్ పేర్కొన్నారు. ఆమనగల్లు మండల కేంద్రంలో మంగళవారం షాద్‌నగర్ ఏసీపీ రంగస్వామి ఆదేశాల మేరకు విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా ఆమనగల్లు పోలీస్‌స్టేషన్ పరిధిలో సీఐ ప్రమోద్ కుమార్ నేతృత్వంలో హోటళ్లు, దాబాలు, బేకరీలు, కిరాణాషాపులు, మొబైల్ దుకాణాలు తనిఖీ చేశారు. పలు షాపుల్లో మద్యం, నిషేధిత గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకొని నలుగురిపై మద్యం కేసులు, ఒకరిపై గుట్కా కేసు, ఆరుగురిపై బహిరంగంగా మద్యం సేవించిన కేసులు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. అలాగే సరియైన పత్రాలు లేని 10 వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ తనిఖీల్లో కేశంపేట సీఐ నరహరి, ఎస్సైలు వెంకటేశ్, శ్రీకాంత్, వరప్రసాద్, రాజ్‌కుమార్, నలుగు ట్రైనీ ఎస్సైలు, 40 మంది సిబ్బంది పాల్గొన్నారు.

కుంట్లూరు పెద్ద చెరువుకు హైడ్రా

ఎఫ్‌టీఎల్‌లో రోడ్డు నిర్మాణంపై స్థానికుల ఫిర్యాదుతో సర్వే

కుంట్లూరు పెద్ద చెరువు వద్ద హైడ్రా, రెవెన్యూ అధికారులు

పెద్దఅంబర్‌పేట, డిసెంబర్ 10 : పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ కుంట్లూరులోని పెద్ద చెరువును హైడ్రా అధికారులు మంగళవారం పరిశీలించారు. చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లలో రోడ్డు నిర్మిస్తున్నారని స్థానికులు ఇచ్చిన ఫిర్యాదులపై స్పందించారు. అబ్దుల్లాపూర్‌మెట్ మండల రెవెన్యూ, ఇరిగేషన్, సర్వే అధికారులతో కలిసి హైడ్రా తహసీల్దార్ హేమామాలిని, ఇన్‌స్పెక్టర్ ఆదిత్య తదితరులు చెరువు సర్వే చేపట్టారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 6 గంటల వరకు హద్దులు నిర్ణయించే పనిలో నిమగ్నయ్యారు. కుంట్లూరు రెవెన్యూ సర్వేనంబర్ 185లో రికార్డుల ప్రకారం దాదాపు 95 ఎకరాల విస్తీర్ణంలో పెద్దచెరువు ఉండగా.. ప్రస్తుతం దాదాపు 65 ఎకరాలకు చెరువు కుంచించుకుపోయినట్టు తెలుస్తున్నది. చెరువును కబ్జా చేసి మున్సిపల్ నిధులు రూ.20 లక్షలతో 30 ఫీట్ల రోడ్డు, ట్రంక్ లైన్ నిర్మాణం చేపడుతున్నారని కుంట్లూరుకు చెందిన కళ్లెం వెంకట్‌రెడ్డి, కళ్లెం ప్రభాకర్‌రెడ్డి హైడ్రా అధికారులకు ఇటీవల ఫిర్యాదు చేశారు. జనమే లేని నిర్మానుష్య ప్రదేశానికి మున్సిపల్ నిధులతో రోడ్డు వేస్తున్నారని ఆరోపించారు. చెరువు కబ్జాను ప్రోత్సహించిన మున్సిపల్ కమిషనర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలు చెల్లించిన పన్నులతో ప్రజలే లేని జాగలకు చెరువును కబ్జా చేసి రోడ్డు వేస్తుండటం సరికాదన్నారు. హైడ్రా అధికారుల వెంట అబ్దుల్లాపూర్‌మెట్ తహసీల్దార్ సుదర్శన్‌రెడ్డి, ఇరిగేషన్, సర్వే అధికారులు వంశీ, జ్యోతి ఉన్నారు.

కాంగ్రెస్ నేత పట్టా భూముల కోసమే రోడ్డు: సీపీఐ

రెవెన్యూ 185 సర్వేనంబర్‌లోని పెద్ద చెరువును ఆక్రమిస్తూ ఎఫ్‌టీఎల్‌లో రోడ్డు నిర్మాణానికి సీపీఐ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నదని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు ఆందోజు రవీంద్రాచారి, ముత్యాల యాదిరెడ్డి అన్నారు. చెరువును పరిశీలించిన అనంతరం నాయకులు విలేకర్లతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రజాప్రతినిధి, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ చామ సంపూర్ణారెడ్డి కుటుంబ సభ్యుల పట్టాభూముల కోసమే ఎఫ్‌టీఎల్‌లో రోడ్డు వేస్తున్నారని ఆరోపించారు. కాలనీలే లేని చోటకు రోడ్డు నిర్మాణానికి కమిషనర్ ఎలా అంగీకరిస్తారని ప్రశ్నించారు. జీహెచ్‌ఎంసీలోని మురుగును తరలించే పేరిట పట్టా భూములకు చెరువును కబ్జా చేసి రోడ్డును వేస్తున్నారన్నారు. ఇందుకు గత ఏడాది డిసెంబర్‌లో కౌన్సిల్ తీర్మానం చేయడాన్ని తప్పుపట్టారు. వారి వెంట ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు అజ్మీరా హరి సింగ్‌నాయక్, సైదులు ఉన్నారు.

అరెస్టయిన ఆశ వర్కర్లకు మద్దతు తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

ఆశ వర్కర్ల హామీలను అమలు చేయాలి

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు అనంతరెడ్డి

మొయినాబాద్, డిసెంబర్10 : ప్రభుత్వం ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా పొట్టగొడుతుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు అనంతరెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం హైదరాబాద్ నగరంలోని హెల్త్ డైరెక్టర్ కార్యాలయాన్ని ముట్టడికి ఆశవర్కర్లు వెళుతుండగా ముందస్తుగా పోలీసులు ఆశ వర్కర్లను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పోలీసుల అదుపులో ఉన్న వారిని బీఆర్ఎస్ నేతలు కలిసి తమ పోరాటానికి మద్దతుగా నిలుస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి మహిళలు అంటే గౌరవం లేదని, ఏ మాత్రం గౌరవం ఉన్నా ఆశ వర్కర్లను అక్రమంగా అరెస్టులు చేసే వారు కాదని చెప్పారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో నాయకులు రావూఫ్, డి. వెంకట్‌రెడ్డి, పి.జగన్‌మోహన్‌రెడ్డి, పి.పరమేశ్, షాబాద్ ప్రవీణ్, కె.భాస్కర్, చిన్న, అమ్జద్, ఎన్.రవి, షరీఫ్ పాల్గొన్నారు.

నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

సైన్స్‌ఫెయిర్ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో అపర్ణ, ఎంఈవో లక్ష్మణ్‌నాయక్

షాబాద్, డిసెంబర్ 10 : విద్యార్థులు సృజనాత్మక, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని ఎంపీడీవో అపర్ణ, ఎంఈవో లక్ష్మణ్‌నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో వెల్‌స్పన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. వివిధ పాఠశాలల విద్యార్థులు 500 మంది ఈ కార్యక్రమంలో పాల్గొని పలు అంశాలపై నమూనాలు తయారుచేశారు. వాటిని అధికారులు, ఉపాధ్యాయులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు సైన్స్‌ఫెయిర్ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాల ద్వారా ఉత్తేజితులు కావాలని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీవో శ్రీనివాస్, వెల్‌స్పన్ ఫౌండేషన్ జీఎం సురేఖ, ప్రాజెక్టు మేనేజర్ భద్రయ్య, బాలుర ఉన్నత పాఠశాల హెచ్‌ఎం గోవింద్, బాలికల పాఠశాల హెచ్‌ఎం యామిని, కేజీబీవీ పాఠశాల ప్రత్యేకాధికారి కృష్ణకుమారి, ఆయా ప్రైవేట్ పాఠశాలల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కుర్మ సంఘం భవన్ ప్రారంభోత్సవానికి తరలిరావాలి

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బీసీసేన జాతీయ అధ్యక్షుడు కృష్ణ, కుర్మ సంఘం నాయకులు

షాబాద్, డిసెంబర్ 10: కుర్మ సంఘం భవన్ ప్రారంభోత్సవానికి అధిక సంఖ్యలో తరలిరావాలని బీసీ సేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ అన్నారు. ఈ నెల 14న నగరంలో జరిగే తెలంగాణ కుర్మ సంఘం భవన్ ప్రారంభోత్సవానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను మంగళవారం షాబాద్‌లోని పీఆర్ఆర్ స్టేడియంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కుర్మలంతా ఏకతాటిపైకి వచ్చి తమ హక్కుల సాధనకు పోరాటం చేయాలని సూచించారు. ఈ నెల 14న నగరంలోని కోకాపేటలో తెలంగాణ కుర్మ సంఘం నూతన భవనం ప్రారంభోత్సవానికి కుర్మలంతా అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కుర్మ సంఘం మండల అధ్యక్షుడు మద్దూరి పాండు, జిల్లా ఉపాధ్యాక్షుడు రాపోలు నర్సింహులు, జిల్లా సహాయ కార్యదర్శి సూద యాదయ్య, మండల ఉపాధ్యాక్షులు క్యామ నారాయణ, బండ కృష్ణ, కార్యదర్శి శివకుమార్, మండల యూత్ అధ్యక్షుడు మహేందర్, సలహాదారుడు బర్క నరేందర్, ప్రభాకర్, జంగయ్య, శ్రీనివాస్, రవీందర్ తదితరులున్నారు.

అజీజ్‌నగర్‌లో క్రీడలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యాదయ్య

సీఎం కప్ మండలస్థాయి క్రీడలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శంకర్

క్రీడల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

మొయినాబాద్, డిసెంబర్ 10 : గ్రామీణ విద్యార్థులు క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మండల పరిధిలోని అజీజ్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో మండల స్థాయి పోటీలను ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థిని, విద్యార్థులు, యువత క్రీడా రంగంలో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ గౌతంకుమార్, ఎంఈవో వెంకటయ్య, ఎంపీవో వెంకటేశ్వర్ రెడ్డి, నాయకులు షాబాద్ దర్శన్, రాంరెడ్డి, కార్యదర్శి జమీల్, క్రీడా ఉపాధ్యాయులు అని తారాణి, సుమ, నీరజ, పాల్గొన్నారు.

కొత్తూరులో..

కొత్తూరు : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచించారు. కొత్తూరు మున్సిపల్ కార్యాలయం వద్ద మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను ఎమ్మెల్యే శంకర్ మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య, వైస్ చైర్మన్ రవీందర్, మున్సిపల్ కమిషనర్ బాలాజీ, ఎంపీడీవో అరుంధతి, తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, నాయకులు దేవేందర్‌యాదవ్, సుదర్శన్‌గౌడ్, దేవేందర్, జగన్, మహేశ్, జనార్దనచారి పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

కడ్తాల్ : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని ఏఎంసీ చైర్మన్ గీతనర్సింహ, వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన, మండలస్థాయి సీఎం కప్–2024 క్రీడా పోటీలను అధికారులు, నాయకులతో కలిసి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ ముంతాజ్, ఎంపీడీవో సుజాత, ఎంఈవో సత్యనారాయణ, హెచ్‌ఎం జంగయ్య, పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్‌గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ నరేశ్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, జోనల్ సెక్రటరీ భీముడునాయక్ నాయకులు హన్మానాయక్, జహంగీర్‌అలీ, యాదయ్య, రామకృష్ణ, పీఈటీలు రాజు, మంజుల పాల్గొన్నారు.

షాబాద్ : సీఎం కప్–2024 మండల స్థాయి క్రీడాపోటీలను మంగళవారం మండల కేంద్రంలోని తెలంగాణ మాడల్ స్కూల్‌లో షాబాద్ ఎంపీడీవో అపర్ణ, సీఐ కాంతారెడ్డి ప్రారంభించారు. వాలీబాల్ పోటీల్లో 20 జట్లు పాల్గొనగా, అందులో బాలికల జట్లు 6, బాలుర జట్లు14 ఉన్నాయి. కార్యక్రమంలో ఎంఈవో లక్ష్మణ్‌నాయక్, ఎంపీవో శ్రీనివాస్, మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కవిత, పీడీ బాబయ్య, పీఈటీ సతీశ్, సత్యనారాయణ, భిక్షపతి, వివిధ పాఠశాలల విద్యార్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

మంచాల : మండల కేంద్రంలో సీఎం కప్ మండల స్థాయి క్రీడోత్సవాలను మంగళవారం సహకార సంఘం చైర్మన్ హనుమంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ క్రీడోత్సవాలకు మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో బాలశంకర్, తహసీల్దార్ కేవీవీ ప్రసాద్‌రావు, సీఐ మధు, ఎంఈవో రామ్‌దాస్ పాల్గొన్నారు.

ఆశలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

ఆరోగ్యశాఖ డైరెక్టర్ కార్యాలయం ముట్టడిలో పాల్గొన్న సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దేవేందర్ తదితరులు

షాబాద్, డిసెంబర్ 10 : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆశ కార్యకర్తలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్, సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం పోలీసు అరెస్టు నిర్బంధాలను తట్టుకొని చేవెళ్ల డివిజన్‌లోని నాలుగు మండలాలకు చెందిన ఆశ కార్యకర్తలతో కలిసి నగరంలోని కోఠి ఆరోగ్యశాఖ డైరెక్టర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆశ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మెనిఫెస్టోలో నిర్ణయించిన ఫిక్సుడ్ వేతనం రూ.18వేలు అందించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ...అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిన ఇప్పటివరకు ఆశ కార్యకర్తల సమస్యలు పరిష్కరించడం లేదని, ప్రభుత్వం నిర్లక్ష్యం వీడకుంటే త్వరలో అసెంబ్లీని ముట్టడిస్తామన్నారు. కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ చేవెళ్ల మండల అధ్యక్షురాలు కృష్ణవేణి, మొయినాబాద్ నాయకురాలు సబిత, శంకర్‌పల్లి నాయకురాలు స్వప్న, నాలుగు మండలాల ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పోటీలు ప్రారంభం

నందిగామ, డిసెంబర్ 10 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం మండలస్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను అధికారులు ప్రారంభించారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి క్రీడాకారులను ఎంపిక చేసి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుమతి, ఎంఈవో శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీలు చంద్రపాల్‌రెడ్డి, కృష్ణ, కుమారస్వామిగౌడ్ పాల్గొన్నారు.

న్యూఇయర్ వేడుకలకు
దరఖాస్తు చేసుకోవాలి

మొయినాబాద్, డిసెంబర్ 10 : న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించుకోవాలనుకునే వారు తప్పకుండా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సీఐ పవన్‌కుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నూతన సంవత్సర వేడుకలను నిర్వహించే నిర్వాహకులు ఈ నెల 15లోపు cybms. telangana. gov.in వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. అనుమతి లేకుండా వేడుకలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని
యువకుడి మృతి

మంచాల, డిసెంబర్ 10: ఎదురుగా వస్తున్న మోటర్ సైకిల్‌ను ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో యువడడు మృతి చెందిన ఘటన మంచాల పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఆగపల్లి సాగర్ రహదారిపై మంగళవారం జరిగింది. ఈ ఘటనకు సంబంధించి మంచాల సీఐ మధు తెలిపిన వివరాల ప్రకారం.. నాగర్‌కర్నూల్ జిల్లా చారకొండ గ్రామానికి చెందిన కొమ్ము ప్రశాంత్‌కుమార్(24) గ్రామంలోని ఓ ఫర్టిలైజర్ షాప్‌లో కూలీ పనిచేసేవాడని, పని నిమిత్తం ప్రశాంత్ మోటర్ సైకిల్‌పై మాల్ నుంచి ఇబ్రహీంపట్నం వెళుతుండగా ఇబ్రహీంపట్నం నుంచి యాచారం వెళుతున్న ఆర్టీసీ బస్సు ఆగపల్లి సమీపంలో ఎదురుగా వస్తున్న మోటర్ సైకిల్‌ను ఢీకొట్టింది. తీవ్ర గాయాలైన ప్రశాంత్‌కుమార్‌ను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. ప్రశాంత్‌కుమార్ మృతదేహాన్ని పోస్ట్‌మాస్టం నిమిత్తం ఇబ్రహీంపట్నం ప్రభుత్వ దవాఖానకు తరలించిన అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించినట్లు ఆయన తెలిపారు.

భార్యతో గొడవ పడి వ్యక్తి ఆత్మహత్య

చేవెళ్ల రూరల్, డిసెంబర్ 10 : కుటుంబ కలహాలతో భార్యతో గొడపడి భర్త ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. చేవెళ్ల మండల పరిధి ధర్మసాగర్ గ్రామానికి చెందిన విజయ్‌కుమార్ (33)వృత్తి రీత్యా టైలర్. ప్రస్తుతం చేవెళ్లలోని ఓ టైలర్ షాపులో పనిచేస్తున్నాడు. అతడి భార్య సుమలతతో కొంత కాలంగా గొడవలు జరుగుతున్నాయి. గొడవ జరిగినప్పుడల్లా చనిపోతానని బేధిరించేవాడు. గతంలో ఒకసారి టవర్ కూడా ఎక్కాడు. 15 రోజులుగా ఇతడు పనికి పోకపోవడంతో మంగళవారం ఉదయం భార్య అడుగగా ఇద్దరి మధ్య గొడవ జరిగింది. దీంతో క్షణికావేశంలో గ్రామంలోని కల్లు కాంపౌండ్‌కు వెళ్లి కల్లు తాగాడు. ఆ తర్వాత అతను ఉంటున్న ఇంటి వెనుక భాగంలో ఉన్న చెట్టుకు ఉరి వేసుకున్నాడు. విజయ్ కుమార్ తల్లి స్వరూప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు. కాగా, ఇతడికి ఇద్దరు కూతుర్లు ఉండగా, చిన్న పాప 10 రోజుల కిందే పుట్టింది.

సంకేపల్లి సగర సంఘం నూతన కమిటీ

ఎన్నికైన సంకేపల్లి సగర సంఘం కమిటీ సభ్యులు

చేవెళ్లరూరల్, డిసెంబర్ 10: శంకర్‌పల్లి మండలం సంకేపల్లి గ్రామ సగర సంఘం కమిటీని మంగళవారం జిల్లా అధ్యక్షుడు మర్క సతీశ్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ సమక్షంలో ఎన్నుకున్నారు. సగర సంఘం కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో గ్రామ అధ్యక్షుడిగా సందోళ్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా సతీశ్, వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా రావిరాల మోహన్, కోశాధికారిగా ఉప్పరి రవీందర్, సంయుక్త కార్యదర్శులుగా ఉప్పరి మల్లేశ్ సగర, ఉప్పరి దాస్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా ఉప్పరి నర్సింహులు, రావిరాల నగేశ్, ప్రచార కార్యదర్శులుగా ఉప్పరి నాగరాజు, రాజేందర్, సలహాదారులుగా చంద్రయ్య, బాలరాజు సగర, సురేశ్, బాలయ్య, రామయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



షాద్‌నగర్‌టౌన్ : షాద్‌నగర్ బైపాస్‌రోడ్డులో లైట్లు వేసుకుని వెళ్తున్న వాహనాలు

షాద్‌నగర్‌టౌన్ : పాగమంచులో రైల్వేస్టేషన్

పరుచుకున్న మంచు దుప్పటి

పాగమంచులో వాహనదారుల రాకపోకలు

ఉదయం 8 దాటినా వీడని మంచు

షాద్‌నగర్‌టౌన్, డిసెంబర్ 10: షాద్‌నగర్ పట్టణాన్ని మంగళవారం పొగమంచు చుట్టేసింది. మనుషులు, రోడ్లు సైతం కనిపించనంతా పొగమంచు కమ్మేసింది. పొగమంచులో వాహనదారులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బంది పడ్డారు. ఎక్కడ చూసినా పొగమంచు కమ్ముకోవడంతో షాద్‌నగర్ పట్టణంతో పాటు బైపాస్‌రోడ్డులో వాహనదారులు లైట్లు వేసుకుని వెళ్లారు. పొగమంచులో కొందరు వాహనదారులు తమ వాహనాలను రోడ్డు పక్కన నిలుపుకొని మంచు పూర్తిగా తగ్గాక వెళ్లారు. పొగమంచులో భానుడు చంద్రుడిలా కనిపించాడు. రైళ్లు సిగ్నల్స్ పొగమంచులో కనిపించక లైట్లు వేసుకొని రాకపోకలు సాగించాయి.

షాబాద్‌లో..

షాబాద్ : షాబాద్ మండలాన్ని పొగమంచు కమ్మేసింది. మంగళవారం తెల్లవారుజామున నుంచి ఉదయం 8గంటల వరకు మంచు కమ్ముకోవడంతో చీకటిగా మారింది. ముంబాయి–బెంగుళూరు లింకు జాతీయ రహదారిపై వెళ్తున్న వాహనాలు మంచు కారణంగా ఉదయం 8గంటల దాటిన తర్వాత కూడా రోడ్డు కనిపించకపోవడంతో లైట్లు వేసుకుని వెళ్లాల్సి వచ్చింది. పొలాల